నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శనివారం 2 మార్చి 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

# పీఆర్‌ఎల్‌ఐ 90శాతం పూర్తి


- బీఆర్‌ఎస్‌పేట జి ల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, మార్చి 1 : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 90శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్‌ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని ప్రజలకు చూయించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లక్ష్మీదేవిపల్లికి వెళ్తున్నారని, పూర్తయిన పనులను చూయించాలని కోరుతున్నామన్నారు. కరివెన, వట్టెం ఇతర పంపుహౌస్ పనులు ఎప్పుడో పూర్తయ్యాయని, కాల్వల నిర్మాణానికి టెండరు ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు. కాల్వలు తవ్వితే 6 నెలల్లోనే పాలమూరు జిల్లాలోని ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పూర్తయిన రిజర్వాయర్లను వదిలిపెట్టి ప్రజలను మభ్యపెట్టేందుకు లక్ష్మీదేవిపల్లికి వెళ్తున్నారని విమర్శించారు. నారాయణపేట-కొండగల్ ఎత్తిపోతల పథకాన్ని రెండేండ్లలో పూర్తి చేస్తామని చెబుతున్నారని, దీనిని తాము స్వాగతిస్తున్నామన్నారు. కానీ పాలమూరు పథకానికి బీఆర్‌ఎస్ పార్టీ ఏమీ చేయలేదని అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు పాలమూరు ప్రజలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, రైతుల సంక్షేమాన్ని కోరుతున్నా పాలమూరుఎత్తిపోతల కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.

# మన్ననూర్ చెక్‌పోస్ట్ వద్ద ఆంక్షల సడలింపు

- ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు.. ఏప్రిల్ 6 నుంచి 10వ తేదీ వరకు..
- నిరంతరం చెక్‌పోస్టుల గుండా ప్రయాణించొచ్చు
- డీఎఫ్‌వో రోహిత్ గోపిడి

అమ్రాబాద్, మార్చి 1 : శ్రీశైలం వెళ్లే భక్తులకు మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద ఆంక్షలను సడలిస్తున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి శుక్రవారం తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 5నుంచి 11వ తేదీ వరకు, ఉగాది నేపథ్యంలో ఏప్రిల్ 6 నుంచి 10వ తేదీ వరకు మన్ననూర్, దోమలపెంట, పాతాళగంగా చెక్‌పోస్టుల వద్ద భక్తులు 24 గంటలు రాకపోకలు సాగించవచ్చన్నారు. తెలంగాణతోపాటు ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వినతులు వచ్చినందునా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఎఫ్‌వో వివరించారు. ఈ దారి గుండా వెళ్లే ప్రతి వాహనం అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలని, వేగం గంటకు 40 కి.మీ.కు మించొద్దన్నారు. హారన్ కొట్టవద్దని, వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపి జంతువులకు ఆహారం పెడితే శిక్షార్హులుగా పరిగణిస్తామన్నా రు. రాత్రి వేళలో వన్యప్రాణులకు ఎలాంటి హాని కలిగించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు



అన్నారం ప్రాజెక్టును పరిశీలిస్తున్న కేటీఆర్



మేడిగడ్డకు చేరుకున్న ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి, తదితరులు

కాళేశ్వరం ప్రాజెక్టు యాత్రలో బీఆర్‌ఎస్ నేతలు కడియం, కేటీఆర్, హరీశ్

## కేసీఆర్‌పై కోపంతో..


# రైతులపై పగబట్టకండి

- మేడిగడ్డకు మరమ్మతులు చేయించి.. నీళ్లను లిఫ్ట్ చేయండి
- 3 పిల్లర్లకు సమస్య వస్తే.. కాళేశ్వరం మొత్తం నష్టపోయిందని బద్నాం చేస్తున్నరు
- రైతులకు కామధేనువు లాంటిది కాళేశ్వరం

'కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు కామధేనువు. అటువంటి కాళేశ్వరాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయండి. నీళ్లను వెంటనే లిఫ్ట్ చేసి రైతులకు అందించండి. నల్లగొండ సభలో కేసీఆర్ ఇచ్చిన మాట మేరకు బీఆర్‌ఎస్ నేతలమంతా మేడిగడ్డకు వచ్చాం. ప్రాజెక్టు రక్షణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వమే గోబెల్స్ ప్రచారం నిర్వహిస్తున్నది. దాన్ని అడ్డుకుని ప్రజలకు వాస్తవాలు వివరించేందుకే ఇక్కడికి వచ్చాం. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల పొడవైన టన్నెల్స్, 1500 కిలోమీటర్లకు పైగా ఉండే కాలువలు కలిగిన భారీ ప్రాజెక్టు కాళేశ్వరంలో కేవలం మేడిగడ్డ బ్యారేజీలో 3 పిల్లర్లకు సమస్యలు వస్తే రాద్ధాంతం చేస్తున్నారు' అని బీఆర్‌ఎస్ నేతలు ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న దుష్ప్రచారంపై వాస్తవాలు ప్రజలకు తెలియజెప్పేందుకు బీఆర్‌ఎస్ నేతలు శుక్రవారం చేపట్టిన చలో కాళేశ్వరంలో భాగంగా ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి మాట్లాడారు. కేసీఆర్‌పై కోపముంటే ఆ కోపాన్ని దయచేసి రైతులపై రాష్ట్రంపై చూపవద్దని వారు కోరారు. ఆలస్యం చేయకుండా మేడిగడ్డకు మరమ్మతులు చేయించి రైతులకు సకాలంలో నీళ్లు అందేలా చూడాలని చెప్పారు.



మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు



మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ నామ నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, తదితరులు



ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గండ్ర వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్, దేవిప్రసాద్, తదితరులు



మేడిగడ్డ వద్ద కేటీఆర్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, గంగుల కమలాకర్, తదితరులు



ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌ను ంచిమే డిగడ్డకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల

# మేడిగడ్డకు బీఆర్‌ఎస్ నాయకులు

జడ్చర్లటౌన్, మార్చి 1 : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతో బీఆర్‌ఎస్ పార్టీ చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. జిల్లాకు చెందిన మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డకు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# కొల్లాపూర్ వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

కొల్లాపూర్, మార్చి 1: బీఆర్‌ఎస్ నుంచి గెలిచి ఎన్నికల సమయంలో హస్తం గూటిలో చేరిన కొల్లాపూర్ వైస్ ఎంపీపీ సభావట్ భోజ్యానాయక్‌పై బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు శుక్రవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ఎట్టకేలకు నెగ్గింది. గత నెల 6వ తేదీన వైస్ ఎంపీపీ సభావట్ భోజ్యానాయక్‌పై అవిశ్వాసానికి ఆరుగురు ఎంపీటీసీలు సంతకాలు చేసి స్థానిక ఆర్డీవోకు నోటీసు అందజేశారు. కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు అవిశ్వాసానికి తేదీని, ఎన్నికల అధికారిగా ఆర్డీవో నాగరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు ఎంపీపీ సమావేశ మందిరంలో ఓటింగ్‌కు హాజరుకావాలని ఆర్డీవో ఎంపీటీసీలకు ఉత్తర్వులు జారీ చేశారు. సదరు అధికారుల సమక్షంలో ఎంపీటీసీలు మంజుల(ఎల్లూరు), రజితా భాస్కర్‌గౌడ్(ఎంపీపీ-ఎన్మన్‌బెట్ల), నాగేంద్రమ్మ(చింతలపల్లి), వరలక్ష్మి (రామాపురం), కొండ్రబుచ్చయ్య (కుడికిళ్ల), పాండూనాయక్(నార్లాపూర్), శంకర్‌నాయక్(బోడబండతండా)పార్మెట్‌లో సంతకాలను చేశారు. అయితే సదరు హాజరైనవారంతా ఎంపీటీసీ సభ్యులేనా కాదా గుర్తించి ధ్రువీకరించమని ఆర్డీవో నాగరాజు ఎంపీడీవోకు సూచించారు. అందుకు ఎంపీడీవో అందరూ ఒకే అని చెప్పారు. అవిశ్వాసానికి కోరం



వైస్ఎంపీపీపైఅవి శ్వాసానికిఅను కూలంగా చేతులెత్తినబీఆ ర్ఎస్ఎం పీటీసీలు

కావాలంటే ఆరుగురు సభ్యులు అవసరం ఉండగా ఏడుగురు సభ్యుల మద్దతు ఏకపక్షంగా బీఆర్‌ఎస్ వైపు ప్రకటించారు. అవిశ్వాసానికి అనుకూలంగా శంకర్‌నాయక్ ప్రతిపాదించగా కొండ్ర బుచ్చయ్య మొదటి సెట్‌లో బలపర్చారు. రెండో సెట్‌లో పాండూనాయక్ ప్రతిపాదించగా ఎస్ మంజుల బలపర్చారు. దీంతో వైస్ ఎంపీపీ భోజ్యానాయక్‌పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ఏడుగురు సభ్యులు ఒకే వైపు చేతులెత్తారు. దీంతో ఎన్నికల కమిషన్ నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వైస్ఎంపీపీ పదవి ఖాళీగా ఉంటుందని, ఎన్నికల అధికారి, ఆర్డీవో నాగరాజు ప్రకటించారు. సమావేశంలో ఎంపీడీవో పట్టాభిరామారావు, తాసీల్దార్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ శేఖర్‌గౌడ్, డీటీ ప్రభాకర్ పాల్గొన్నారు.

# సిడె ఉత్సవం.. భక్తి పారవశ్యం



పోలేపల్లిలోని ఎల్లమ్మ తల్లి మూలవిరాట్

- కనులపండువగా పోలేపల్లి జాతర
- లక్షకుపైగా తరలివచ్చిన భక్తులు
- జనసంద్రమైన జాతర ప్రాంగణం
- ఎల్లమ్మ తల్లి దర్శనంతో తన్మయత్వం

బొంరాస్‌పేట/కోస్గి, మార్చి 1 : పోలేపల్లి ఎల్లమ్మ సిడె ఉత్సవం కనులపండువగా సాగింది. తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరాగా.. వారి సమక్షంలో వేడుక ఆద్యంతం ఆనంద భరితంగా జరిగింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ జాతర వైభవంగా జరుగుతున్నది. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సిడె కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నయనానందకరంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లీ.. మమ్మల్ని చల్లంగా చూడమ్మా.. అన్న నామస్మరణ మార్మోగింది. భక్తుల కేరింతలు, జయజయ ధ్వనులు ఓవైపు.. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు మరో వైపు జాతరకే హైలెట్.. మహిళలు పూనకాలతో ఊగిపోయారు. సాయంత్రం సిడె వేడుక 15 నిమిషాలపాటు శోభాయమానంగా జరిగింది.

అంతకు ముందు జల్లి ఉత్సవంలో భాగంగా ఆలయంలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని పల్లకీలో ఉంచి గుడికి సమీపంలో ఉన్న బావి వద్దకు మేళతాళాలు, కొమ్ము వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ బావిలో విగ్రహానికి స్నానం చేయించిన తర్వాత మళ్లీ ఆలయానికి చేర్చారు. అక్కడ కుంభం పోసిన తర్వాత ఆలయ కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు, మేనేజర్ రాజేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించిన రథానికి ఉన్న పొడవైన స్తంభానికి చివరన ఏర్పాటు చేసిన తొట్లెలో ఉంచి ఆలయం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేయించారు. ఈ సమయంలో అమ్మవారి రథాన్ని లాగడానికి భక్తులు వేల సంఖ్యలో పోటీపడ్డారు. సిడె తిరుగున్న



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు



పోలేపల్లి ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా సిడె నిర్వహిస్తున్న భక్తులు

సమయంలో పలువురు భక్తులు పూనకాలు నిండారు. భక్తులు వేపాకు, పసుపు, గవ్వలు కలిపిన గవ్వల బండారును అమ్మవారిపైకి విసరగా.. గవ్వలను ఏరుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు. పోతరాజుల విన్యాసాలు జాతరలో ఆకర్షణగా నిలిచాయి.

**లక్షకుపైగా భక్తుల రాక**

ఉమ్మడి మహబూబ్‌నగర్‌తోపాటు రంగారెడ్డి, పొరుగు జిల్లాలు, మహారాష్ట్రలోని షోలాపూర్, భీవండి, గుజరాత్‌లోని అహ్మదాబాద్, సూరత్, పక్క రాష్ట్రాల నుంచి భక్తులు లక్షకుపైగా తరలిరాగా జాతర ప్రాంగణం జనసంద్రమైంది. సిడె ఉత్సవాన్ని తిలకించి తన్మయ త్వం చెందారు. అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి బారులుదీరారు. బోనం కుండలు, మేకపోతులు, కోడి పుంజులతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. క ష్టాలు తీర్చాలని అమ్మవారిని వేడుకున్నారు. కొం దరు భక్తులు తలనీలాలు సమర్పించి కోనేరులో స్నానం ఆచరించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక బస్సులు**

ఎల్లమ్మ జాతరకు కోస్గి, తాండూరు, పరిగి, నారాయణపేట ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు. షోలాపూర్ భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో తాండూరు బస్టాండ్ భక్తులతో కిటకిటలాడింది. ఎడ్ల బండ్లు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు జాతరకు తరలి వచ్చారు. సిడెను తిలకించిన అనంతరం స్వస్థలాలకు తిరిగివెళ్లారు. నీటి సమస్య రాకుండా ఆలయ కమిటీ ట్యాంకర్లను ఏర్పాటు చేసింది. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.



స్వామికిప ట్టు వస్త్రాలుస మర్పిస్తున్న దృశ్యం

# శ్రీగిరిలో మహాశివరాత్రిఉ త్సవాలు షురూ..

- శాస్త్రోక్తంగా ధ్వజారోహణం, సకల దేవతాహ్వానం

శ్రీశైలం, మార్చి 1 : శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సంప్రదాయ బద్ధంగా పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో ఆలయ ప్రవేశం చేసి యాగశాలలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ శివసంకల్పాన్ని పఠించిన వేదపండితులు భ్రమరాంబ, మల్లికార్జునస్వామికి పూజలు చేశారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం, చండీశ్వరపూజ, కంకణపూజ, కంకణధారణ, అఖండ దీపస్థాపన, వాస్తుపూజ, వాస్తుహో మం ప్రధాన కలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అంకురార్పణలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని మట్టిని తీసుకుని 9 పాలికలలో వేసి క్రతువును చేశారు. ధ్వజారోహణలో భాగంగా నూతన వస్త్రంపై నంది పటాన్ని సిద్ధం చేసి ఊరేగించి చండీశ్వరస్వామి సమక్షం లో ప్రత్యేక పూజలు చేశారు. భేరిపూజ తరువాత మేళతాళాలతో సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికారు. అనంతరం భ్రమరాంబ, మల్లికార్జునస్వామికి శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీనివాసులు పట్టువస్త్రాలను సమర్పించారు.